# భిక్షుక శాసనం

"నక్షత్రం"

పూర్వం స్వర్ణముఖి అనే రాజ్యాన్ని చంద్రపాలుడు అనే రాజు పరిపాలిస్తూ వుండేవాడు. అతని రాజ్యంలో అనేకమంది భిక్షుకులుండేవారు. తనరాజ్యంలో భిక్షుకులన లేకుండా చేయాలనే వుద్దేశ్యం కలిగింది చంద్రపాలునికి. ఖజానా నుండి ఏటా కొంతధనాన్ని భిక్షుకులకు పంచి పెట్టిస్తుండేవాడు. అందుచేతనయినా రాజ్యంలో బిచ్చమెత్తుకుతిరిగేవారు తగ్గి ప్రతిఒక్కడు ఏదో పని సంపాదించుకొని తమ పొట్టలు పోసుకుంటూ రాజు చేసిన మేలుకు సంతసిస్తారనుకొన్నాడు పిచ్చి చంద్రపాలుడు. "బూడిదలో పోసిన పన్నీరు" సామెతగా రాజ్యంలోవున్న ప్రజలందరు రాజు పంచిపెడుతున్న ద్రవ్యాన్ని ఆర్జించడం మొదలెట్టారు.

ఒకదినమున తన మంత్రియయిన చక్రధరుని పిలచి "చక్రధరా! సంవత్సరమునుండి నేను భిక్షుకులను మన రాజ్యంలో లేకుండా చేయు నిమిత్తమై ఖజానానుండి ద్రవ్యాన్ని ఖర్చుచేసే ఏర్పాటు చేశాను. ఈ సంవత్సరపు జనాభాలో ఎంతమంది భిక్షుకులకు పనిపాటలుదొరికాయో చూడాలని వుంది — అందుచేత రేపు మన రాజ్యంలో చాటింపు వేయించి వారంరోజులలో లెక్కలు తేల్చాలి" అంటూ శాసించాడు.

ఆజ్ఞ శిరసా వహించి చక్రధరుడు చాటింపు వేయించాడు. తదుపరి రాజ్యంలోని లెక్కలు వ్రాయడానికిగాను పరివారంతో బయలుదేరాడు. ఇదివరలో వ్యవసాయం చేసుకుంటూ జీవితం గడుపుతున్న రైతులు, మరి ఇతర కూలి ప్రజలు ఎంతోమంది రాజు పంచుతున్న ద్రవ్యాన్ని ఆర్జిస్తున్నట్లుగా చూపెట్టబడ్డారు. ఈ విధంగా చక్రధరుడు తన పరివారాన్ని వెంట నిడుకొని రాజధాని చేరుకున్నాడు.

చక్రధరుని రాకకు పూర్వం చంద్రపాలుడు తన మనస్సులో "ఈ పాటికి నారాజ్యంలో భిక్షుకులు తగ్గిపోయి ప్రతి ఒక్కరికి పని దొరికి నేను చేసిన మేలుకు ఎంతో పొగుడుతారు," అనుకుంటూ ఎంతో సంతోషించసాగాడు. మంత్రిగారు రాజభవనానికి చేరుకుని లెక్కలన్నింటిని చూపగా చంద్రపాలుడు ఆశ్చర్యంతో "చక్రధరా! నేనొకటి తలచిన దైవమొకటి తలచునుగదా! నారాజ్యంలో ఏ భిక్షుకుడైనా తిరగకుండా చేయాలనే వుద్దేశ్యంతో ఖజానా నుండి ఎంతో ఖర్చుపెట్టాను. మన రాజ్య ప్రజలు ఈ విధంగా దొరుకుతున్న ధనానికి ఆశపడి తమ వ్యవసాయ పనులు కూడ మానుకొని ఖజానా లూటీ చేశారు. ఈరోజునుండి భిక్షుకులు నాకంట పడితే వారికి మరణ దండనే శిక్షగా విధిస్తున్నా-వారిని చూడకూడదం"టూ కఠినంగా శాసించాడు— ★

---

వెళ్ళిపోవాలి' అని వ్రాసేడు. కనుక మంత్రి ఏచీటీతీసుకున్నా అతను దేశమువదలి వెళ్లుట తప్పదని రాజు ఉద్దేశ్యము. రాజు యిలా వ్రాసేడన్న సంగతి ఎవరికీ తెలియదు. కాని అతన్నికంటె తెలివితేటలు ఎక్కువున్న మంత్రి అతనిని టోకరా కొట్టించాడు.

రెండు కాగితాలమీదా కూడా తాను దేశం వదలి వెళ్ళిపోవాలని రాజు వ్రాసివుంటాడని మంత్రి ఊహించాడు. కనుక తనదగ్గరనున్న చీటీ గట్టిగా చేతితోపట్టుకుని ఇలా అన్నాడు. "రాజా! ఒక కాగితం ముక్కమీద నాకు సగమురాజ్యము ఇస్తానని, రెండవదానిమీద నేను దేశంవదలి వెళ్ళిపోవాలని తమరు వ్రాసేరు. నేను తీసుకున్న కాగితంలో ఎలావుంటే అలా చేస్తామన్నారు. ఇదిగో నా చేతిలోని కాగితంముక్కకు నిప్పంటించి కాల్చివేస్తున్నాను. ఇప్పుడు తమ చేతిలోని కాగితం విప్పండి. అందులో నేను దేశంవదలి వెళ్లాలని వుంటే, నా దగ్గరవున్న కాగితం మీద నాకు అర్ధరాజ్యము యిస్తామని వుండివుండాలి. ఆ ప్రకారం చెయ్యమని నా మనవి." మంత్రి యిలా అని కాగితంముక్క కాలిచివేసేనరికి గత్యంతరము లేక రాజు తన చేతిలో కాగితం చీటి విప్పి, సభ్యులకు చూపించి, మంత్రికి అర్ధ రాజ్యము యిచ్చాడు. ★